TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 152 | మంగళవారం13 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



### మోదీ సర్కార్‌లోని 200 మంది

## అధికారులు మాతో టచ్‌లో ఉన్నారు: రాహుల్ గాంధీ

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి చెందిన 200 మంది అధికారులు తమకు సమాచారం అందిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తమకు సమాచారం అందిస్తున్న అధికారులు ఈడీ, సీబీఐ, విదేశాంగ శాఖలో పని చేస్తున్నారని రాహుల్ తెలిపారు. వారందరూ ఎన్నికల సంఘం అక్రమాలపై అసంతృప్తితో ఉన్నారని, అందుకే తమకు సహకరిస్తున్నారని రాహుల్ పేర్కొన్నారు. ఢిల్లీలో ప్రతిపక్షాల నిరసన సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు.

### ఎన్నికల్లో ఓటమి భయంతోనే మోదీ సర్కార్

# ‘సర్’ను అమలు చేస్తోంది....

2 లో..

- మతాలు, ప్రాంతాల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోంది
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు
- జనాభా పెరుగుతుంటే ఓట్లు ఎలా తగ్గుతున్నాయి..?
- ఈ విషయంలో ఎవరు సమాధానం చెబుతారు
- బీజేపీ రెండు వర్గాలను తయారు చేస్తోంది
- దేశంలో శాశ్వత విభజనను బీజేపీ తీసుకొస్తోంది..
- సీఈసీపై మరో స్వతంత్ర పోరాటం జరుగుతోంది..
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ప్రధానమంత్రి నరేంద్రమోదీ సర్కారుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్, బిహార్, మహారాష్ట్రలో సర్ (ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ) ఎక్కడ తీసేశారో అక్కడ బీజేపీ గెలుస్తోందని ధ్వజమెత్తారు. మతాలు, ప్రాంతాల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోందని దుయ్యబట్టారు. మనుగడ లేని రాష్ట్రాల్లో ఇతర పార్టీలు గెలుస్తున్నాయని వెల్లడించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. సీఈసీ ఎంపికలో సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తిని తొలగించారని ప్రస్తావించారు. ఈరోజు (సోమవారం) ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగుతున్న ధర్నాలో సీఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ మంత్రులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

### సుప్రీం కోర్టు తలుపులు తెరిచే

## ఉంటాయ్: చీఫ్ జస్టిస్

సుప్రీం కోర్టు తలుపులు అందరికీ తెరిచే ఉంటాయని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ తాజాగా వ్యాఖ్యానించారు. అయితే, ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రతిపక్షాలతో సమావేశం కాలేనని నిస్సహాయత వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ అంశం కోర్టు పరిధిలో ఉందని అన్నారు. అయితే, ఈ విషయంలో ప్రతిపక్షాలు కోర్టులో పిటిషన్ వేయవచ్చని చెప్పారు. సర్ ప్రక్రియపై చర్చించేందుకు అనుమతిని కోరుతూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ నిన్న లేఖలు రాసిన విషయం తెలిసిందే.



### ఫార్ములా ఈ-కార్ రేస్ కేసు.. ఏసీబీ

## కోర్టులో కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్



తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈరోజు(సోమవారం) నాంపల్లి ఏసీబీ కోర్ట్‌లో ఈ పిటిషన్ వేశారు. ఈ కేసుకు సంబంధించి ఏసీబీ వేసిన ఛార్జ్‌షీట్‌లో తన పేరును తొలగించాలని మాజీ మంత్రి కోరారు. నిందితుల జాబితా నుంచి తన పేరును తప్పించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. కేటీఆర్ వేసిన డిశ్చార్జ్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టు వచ్చే నెలలో(నవంబర్) విచారణ జరపనున్నట్లు తెలుస్తోంది.

### సింగూరు ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ యాక్షన్

## ప్లాన్ ఏంటి: హరీశ్ రావు

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు(సోమవారం) మీడియాతో మాట్లాడుతూ.. రైతు కూలీలకు డబ్బులు ఇవ్వడానికి కాంగ్రెస్‌కు మనసు లేదని మండిపడ్డారు. పంటలు వేయొద్దంటే రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రైతు కూలీలు ఎలా బతకాలి.. వలసలు పోవాలా అని నిలదీశారు వలసలు మొదలయ్యాయని విమర్శించారు.



### ఢిల్లీలో నిరసనల వేళ..

## సీజేఐ కీలక ఆదేశాలు

: సీఈసీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో సుప్రీంకోర్టు వరకు ర్యాలీ చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ క్రమంలో ఢిల్లీ నిరసనల వేళ న్యాయవాదుల రాకపోకలకు సంబంధించి సుప్రీంకోర్టు సీజేఐ కీలక ఆదేశాలు జారీ చేశారు. న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు ఉండకూడదని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు. నిరసనలు, ఆందోళనల పేరుతో న్యాయస్థానాల కార్యకలాపాలకు విఘాతం కలగకూడదని ఢిల్లీ పోలీసులకు సీజేఐ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.





### ‘ఫసల్ బీమా అమలు చేయాల్సిందే’..

## రేవంత్ సర్కార్‌కు రాంచందర్ హెచ్చరిక

వార్త 2లో

# ఎన్నికల్లో ఓటమి భయంతోనే మోదీ సర్కార్ 'సర్' ను అమలు చేస్తోంది.

**మతాలు, ప్రాంతాల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోంది**

**సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు**

**జనాభా పెరుగుతుంటే ఓట్లు ఎలా తగ్గుతున్నాయి..?**

**ఈ విషయంలో ఎవరు సమాధానం చెబుతారు**

**బీజేపీ రెండు వర్గాలను తయారు చేస్తోంది**

**దేశంలో శాశ్వత విభజనను బీజేపీ తీసుకొస్తోంది..**

**సీఈసీపై మరో స్వతంత్ర పోరాటం జరుగుతోంది..**

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

ఢిల్లీ,

ప్రధానమంత్రి నరేంద్రమోదీ సర్కారుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్, బిహార్, మహారాష్ట్రలో సర్ (ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ) ఎక్కడ తీసేశారో అక్కడ బీజేపీ గెలుస్తోందని ధ్వజమెత్తారు. మతాలు, ప్రాంతాల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోందని దుయ్యబట్టారు. మనుగడ లేని రాష్ట్రాల్లో ఇతర పార్టీలు గెలుస్తున్నాయని వెల్లడించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. సీఈసీ ఎంపికలో సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తిని తొలగించారని ప్రస్తావించారు. ఈరోజు (సోమవారం) ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగుతున్న ధర్నాలో సీఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ మంత్రులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు.

**జనాభా పెరుగుతుంటే ఓట్లు ఎలా తగ్గుతున్నాయి..?**

2014లో 81 కోట్ల ఓట్లు వచ్చాయని.. 2019లో 91 కోట్ల ఓట్లు, 2023లో 97 కోట్ల ఓట్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. ఇప్పటికే 13 కోట్ల ఓట్లు తొలగించారని,



ఇప్పుడు ఉన్న జనాభా ఎంత అని ప్రశ్నించారు. జనాభా పెరుగుతుంటే ఓట్లు ఎలా తగ్గుతున్నాయి..? అని నిలదీశారు. ఈ విషయంలో ఎవరు సమాధానం చెబుతారని అడిగారు. రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు కూడా మోదీకి ఈ విషయం గురించి ఎందుకు చెప్పట్లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. బీజేపీ రెండు వర్గాలను తయారు చేస్తోందని.. అనుకూలం ఉన్న వారికి ఓట్లు, ఇతరులను ఓట్లులేని వారిగా తయారు చేస్తోందని ధ్వజమెత్తారు. దేశంలోని పౌరులను మోదీ సర్కార్ రెండు రకాలుగా విడగొడుతోందని మండిపడ్డారు. ఓటు హక్కు కోల్పోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

**దేశంలో శాశ్వత విభజనను బీజేపీ తీసుకొస్తోంది..**

దేశంలో శాశ్వత విభజనను బీజేపీ తీసుకొస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. సీఈసీపై మరో స్వతంత్ర పోరాటం జరుగుతోందని వెల్లడించారు. జ్ఞానేశ్ గో బ్యాక్ పేరుతో తమ ఆందోళన కొనసాగుతోందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సర్ వ్యతిరేక పోరాటం, మరో స్వతంత్ర పోరాటమేనని.. సైమన్ గో బ్యాక్ పోరాటం లాగే తాము పోరాటం చేస్తామని అన్నారు. ఇన్నాళ్లు సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలను ఉపయోగించి ప్రత్యర్థులను అణిచివేశారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలవదనే అభిప్రాయంతో 'సర్'ను అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. తమకు ఓటు వేయని వారి ఓట్లను 'సర్' పేరుతో తొలగిస్తున్నారని ఆగ్రహించారు.

**ఏఐను ఉపయోగించి బీజేపీ వ్యతిరేక ఓట్లు తొలగిస్తున్నారు..**

ఏఐను ఉపయోగించి బీజేపీ వ్యతిరేక ఓట్లు తొలగిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. మోదీకి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న యువత ఓట్లను కూడా తొలగిస్తున్నారని ఫైర్ అయ్యారు. మోదీ ఎందుకు జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడుతున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓట్లను తొలగించి పశ్చిమబెంగాల్, బిహార్, హరియానాలో గెలిచారని ధ్వజమెత్తారు. ఓటు లేకపోతే ఏ పార్టీ పేదలను పట్టించుకోదని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## మోదీ సర్కార్‌లోని 200 మంది అధికారులు మాతో టచ్‌లో ఉన్నారు: రాహుల్ గాంధీ

ఇంటర్నెట్ డెస్క్:

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి చెందిన 200 మంది అధికారులు తమకు సమాచారం అందిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తమకు సమాచారం అందిస్తున్న అధికారులు ఈడీ, సీబీఐ, విదేశాంగ శాఖలో పని చేస్తున్నారని రాహుల్ తెలిపారు. వారందరూ ఎన్నికల సంఘం అక్రమాలపై అసంతృప్తితో ఉన్నారని, అందుకే తమకు సహకరిస్తున్నారని రాహుల్ పేర్కొన్నారు. ఢిల్లీలో ప్రతిపక్షాల నిరసన సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. 'ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయని సీజేఐకి చెప్పాలనుకున్నాం. అందుకే ఆయన అపాయింట్‌మెంట్ కోరాం. మా విజ్ఞప్తిని ఆయన తిరస్కరించారు. మేం ఎక్కడికి వెళ్లాలనుకున్నా పోలీసులు అడ్డుకుంటున్నారు. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసుకోవాలని సీజేఐ అన్నారు. అందుకే ఇవాళ సుప్రీంకోర్టుకు ర్యాలీగా వెళ్తున్నాం. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనుకునేవారు మాతో కలిసిరండి' అని రాహుల్ పిలుపునిచ్చారు. ప్రజలందరూ ఓ వైపు ఉంటే, ప్రధాని మోదీ, అమిత్ షా, జ్ఞానేష్ కుమార్ మరో వైపు ఉన్నారని రాహుల్ అన్నారు. తప్పుచేసినవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్‌ను ప్రక్షాళన చేసేవరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇండియా బ్లాక్ లేదా సీజేపీ ఎవరు నిరసన తెలిపినా.. అందరి లక్ష్యం ఒకటేనని రాహుల్ పేర్కొన్నారు. పౌర సమాజ సంస్థలు, ఉద్యోగులు, సాధారణ ప్రజలు ఈ ఉద్యమంలో తమతో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

## సుప్రీం కోర్టు తలుపులు తెరిచే ఉంటాయ్: చీఫ్ జస్టిస్

ఇంటర్నెట్ డెస్క్:

సుప్రీం కోర్టు తలుపులు అందరికీ తెరిచే ఉంటాయని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ తాజాగా వ్యాఖ్యానించారు. అయితే, ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రతిపక్షాలతో సమావేశం కాలేనని నిస్సహాయత వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ అంశం కోర్టు పరిధిలో ఉందని అన్నారు. అయితే, ఈ విషయంలో ప్రతిపక్షాలు కోర్టులో పిటిషన్ వేయవచ్చని చెప్పారు. సర్ ప్రక్రియపై చర్చించేందుకు అనుమతిని కోరుతూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ నిన్న లేఖలు రాసిన విషయం తెలిసిందే. ఓటు చోరీకి ఫుల్ స్టాప్ పడటం, సీఈసీ రాజీనామా, సర్ ప్రక్రియకు ముగింపు పలకాలన్న అభ్యర్థనలతో వినతిపత్రం ఇచ్చేందుకు సమయం కోరారు.'వారి నుంచి నాకు లేఖ వచ్చింది. ఆ రాత్రే నేను ప్రత్యుత్తరం ఇచ్చాను. మీటింగ్ ఎందుకు కుదరదో కారణాలను కూడా వివరించాను. సుప్రీం కోర్టు తలుపులు ప్రతి ఒక్కరికీ తెరిచే ఉంటాయి. ప్రభుత్వ సంస్థల నుంచి సామాన్య పౌరుల వరకూ ప్రతి ఒక్కరూ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చు. ప్రతి పౌరుడికీ ఈ హక్కు ఉంటుంది. వారి అభ్యంతరాలను విని చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటాము' అని అన్నారు. జాతీయ మానవహక్కుల సంస్థ 33వ వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ లేవనెత్తిన అంశాలపై న్యాయప్రక్రియల ద్వారా దృష్టిసారించడం మెరుగ్గా ఉంటుందని చీఫ్ జస్టిస్ తన లేఖలో అభిప్రాయపడ్డట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మరోవైపు, కాంగ్రెస్ నేడు ఛలో ఢిల్లీ – మార్చ్ ఫర్ డెమోక్రసీ కార్యక్రమాన్ని తలపెట్టింది. పార్టీలు, కులాలకు అతీతంగా ఈ కార్యక్రమం జరుగుతోందని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

## ఢిల్లీలో నిరసనల వేళ.. సీజేఐ కీలక ఆదేశాలు

ఢిల్లీ,

: సీఈసీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో సుప్రీంకోర్టు వరకు ర్యాలీ చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ క్రమంలో ఢిల్లీ నిరసనల వేళ న్యాయవాదుల రాకపోకలకు సంబంధించి సుప్రీంకోర్టు సీజేఐ కీలక ఆదేశాలు జారీ చేశారు. న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు ఉండకూడదని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు. నిరసనలు, ఆందోళనల పేరుతో న్యాయస్థానాల కార్యకలాపాలకు విఘాతం కలగకూడదని ఢిల్లీ పోలీసులకు సీజేఐ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భద్రతా ఆంక్షల వల్ల న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఇబ్బందులు పడకుండా రాకపోకలను సుగమం చేయాలన్నారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న రాజ్యాంగ అంశాలపై విచారణల ద్వారానే పరిష్కారం సాధ్యమని, ప్రత్యేక భేటీలు కుదరవని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

**సీఈసీ వ్యతిరేకంగా సుప్రీంకోర్టు మార్చ్**

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలంటూ, 'సర్' ప్రక్రియను రద్దు చేయాలంటూ దేశ రాజధాని ఢిల్లీలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ నాయకత్వంలోని 'ఇండియా' కూటమి కొద్దిరోజులుగా నిరసనలు చేపడుతోన్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈరోజు సీఈసీకి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు మార్చ్ నిర్వహించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ర్యాలీగా వెళ్లనున్నారు. ఈ ర్యాలీలో మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఇండియా కూటమి నేతలు, కేసీ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు సహా వివిధ రాష్ట్రాల కాంగ్రెస్ సీఎంలు, నేతలు పాల్గొననున్నారు. యువత, విపక్ష పార్టీలు, పౌర సమాజ సంస్థలు మార్చ్‌లో పాల్గొనాలని రాహుల్ పిలుపునిచ్చారు. భారత ప్రజల తరఫున సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వినతిపత్రం సమర్పిస్తామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**మరోసారి మెట్రో సేవలపై ఆంక్షలు**

మరోవైపు సుప్రీంకోర్టు మార్చ్ ఆందోళన నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. మరోసారి ఢిల్లీలో మెట్రో సేవలపై ఆంక్షలు విధించారు. భద్రతా కారణాల దృష్ట్యా ఆరు మెట్రో స్టేషన్ల గేట్లు మూసి వేస్తున్నట్లు డీఎమ్ఆర్‌సీ ప్రకటించింది. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. పటేల్ చౌక్, జన్‌పథ్, రాజీవ్ చౌక్, మండీ హౌస్, సెంట్రల్ సెక్రటేరియట్, బరాఖంబా స్టేషన్ల గేట్లను ఈరోజు మూసివేయనున్నారు.

## ఫార్ములా ఈ-కార్ రేస్ కేసు.. ఏసీబీ కోర్టులో కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్

హైదరాబాద్,

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈరోజు(సోమవారం) నాంపల్లి ఏసీబీ కోర్ట్‌లో ఈ పిటిషన్ వేశారు. ఈ కేసుకు సంబంధించి ఏసీబీ వేసిన ఛార్జ్‌షీట్‌లో తన పేరును తొలగించాలని మాజీ మంత్రి కోరారు. నిందితుల జాబితా నుంచి తన పేరును తప్పించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. కేటీఆర్ వేసిన డిశ్చార్జ్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టు వచ్చే నెలలో(నవంబర్) విచారణ జరపనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో ఏ1 నిందితుడిగా కేటీఆర్ పేరును ఏసీబీ అధికారులు ఛార్జ్‌షీట్‌లో చేర్చిన విషయం తెలిసిందే. ఏసీబీ వేసిన వేసిన ఛార్జ్‌షీట్‌ను న్యాయస్థానం పరిగణలోకి తీసుకుంది. ఈ కేసులో ఇప్పటికే కేటీఆర్ రెండు సార్లు కోర్టు విచారణకు హాజరయ్యారు. ఇప్పుడు తాజాగా ఏసీబీ ఛార్జ్‌షీట్‌లో తన పేరు తొలగించాలంటూ కేటీఆర్ వేసిన డిశ్చార్జ్ పిటిషన్‌పై త్వరలోనే ఏసీబీ కోర్ట్ విచారణ చేయనున్నట్లు సమాచారం.

## సింగూరు ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ యాక్షన్ ప్లాన్ ఏంటి: హరీశ్ రావు

హైదరాబాద్,

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు(సోమవారం) మీడియాతో మాట్లాడుతూ.. రైతు కూలీలకు డబ్బులు ఇవ్వడానికి కాంగ్రెస్‌కు మనసు లేదని మండిపడ్డారు. పంటలు వేయొద్దంటే రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రైతు కూలీలు ఎలా బతకాలి.. వలసలు పోవాలా అని నిలదీశారు. బీఆర్ఎస్ ఉన్నపుడు వలసలు వాపస్ వచ్చాయని.. ఇప్పుడు మళ్లీ వలసలు మొదలయ్యాయని విమర్శించారు.రైతులు డీజిల్ ఇంజిన్‌లు పెట్టుకుని పంటలను కాపాడుకుంటున్నారని.. ప్రతి దానికీ ఎల్‌నినోతో లింక్ పెడుతున్నారని మండిపడ్డారు. బొగ్గు లేదంటే కూడా ఎల్‌నినో అంటున్నారన్నారు. సర్కార్ నిర్లక్ష్యం వల్లే రాష్టానికి ఈ పరిస్థితి వచ్చిందని విరుచుకుపడ్డారు. దేవాదులలో మోటార్లు ఎందుకు నడపడం లేదని ప్రశ్నించారు. సింగూరు ప్రాజెక్ట్‌లో వాడుకునేందుకు రెండు టీఎంసీలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఆ నీళ్లను కూడా బీర్ల కంపెనీలకు ఇస్తున్నారని ఆరోపించారు. దసరా లిక్కర్‌కు షార్టేజ్ రావొద్దని వాళ్లకు నీళ్లు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యమని ప్రశ్నించారు. సింగూరుపై కాంగ్రెస్ యాక్షన్ ప్లాన్ ఏంటని ప్రశ్నించారు.పంటల కోసం జూరాల గేట్లు తెరిస్తే రైతులను జైలుకు పంపారని.. తాగునీరు ఇవ్వకుండా బీర్ల కంపెనీలకు నీళ్లు ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. నీళ్లుండి కూడా ఎత్తని ప్రభుత్వం ఇది అంటూ మండిపడ్డారు. రైతులతో గంట సేపు మాట్లాడే సమయం ముఖ్యమంత్రికి లేదా అంటూ ప్రశ్నించారు. బీర్ల కంపెనీలకు నీళ్లు, ఢిల్లీలో రాజకీయాలు తప్ప ఈ ప్రభుత్వానికి ఇంకో పని లేదని హరీశ్ రావు విమర్శించారు.

## సుప్రీంతీర్పు తర్వాతే స్థానిక ఎన్నికలు

**ఏపీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వెల్లడి**

అమరావతి, ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఎన్నికల ప్రక్రియను ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, ఇతర ఉన్నతాధికారులతో ఈరోజు ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గత రెండు నెలలుగా ఎన్నికల ఏర్పాట్లపై కసరత్తు చేస్తున్నామని, అధికారులు అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నారని వివరించారు. ఈ ఎన్నికలను బ్యాలెట్ పేపర్ల విధానంలోనే నిర్వహిస్తామని ఆయన తెలిపారు. 2026 ఫిబ్రవరి 5వ తేదీ నాటి ఫొటో ఓటర్ల జాబితాను ఈ ఎన్నికలకు ప్రామాణికంగా తీసుకోనున్నట్లు వెల్లడించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణకు అవసరమైన ప్రింటింగ్ ప్రెస్‌ను కూడా త్వరలో ఖరారు చేయనున్నట్లు తెలిపారు.

## 'ఫసల్ బీమా అమలు చేయాల్సిందే'.. రేవంత్ సర్కార్‌కు రాంచందర్ హెచ్చరిక

హైదరాబాద్,

2014కు ముందు దేశంలో అనేక కుంభకోణాలు చూశామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక దళారీ వ్యవస్థ లేకుండా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చారని తెలిపారు. ఈరోజు(సోమవారం) మీడియాతో మాట్లాడుతూ.. రోడ్లు, రైల్వే, ఎయిర్ వేస్‌ను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. తెలంగాణకు 12 ఏళ్లలో పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని చెప్పారు. 41 రైల్వే స్టేషన్లను ఆధునికీకరించారని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఛాలెంజ్‌ను తాను స్వీకరిస్తున్నా అని.. ఓట్ డిలీట్ అయిన వాళ్లలో పది మందిని ఎన్నికల కమిషన్ కార్యాలయానికి తీసుకురావాలన్నారు.ఒసామా బిన్ లాడెన్ వారసులు కాంగ్రెస్ పార్టీ నేతలు అంటూ రాంచందర్ రావు విరుచుకుపడ్డారు. దేవుళ్లను ఎగతాళి చేయొద్దని.. హిందువులు ఆగ్రహంతో ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. రైతులు చనిపోతుంటే ముఖ్యమంత్రి, మంత్రులు ప్రత్యేక విమానాల్లో ఢిల్లీకి వెళ్లారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చేసే పిచ్చి తుగ్లక్ పనులకు పోతారా అంటూ ఫైర్ అయ్యారు. తెలంగాణ ప్రజలు, రైతుల మీద ఉన్న ప్రేమ ఇదేనా రేవంత్ రెడ్డి అంటూ ప్రశ్నించారు. తెలంగాణ రైతులను ఆదుకోవాలని, ఫసల్ బీమా యోజన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫసల్ బీమా యోజన అమలు చేయకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.కాక్రోచ్.. పిక్రోచ్ కలిసి దేశాన్ని ఏం చేయాలనుకుంటున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రశ్నించారు. త్వరలో జరగబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ఇదంతా చేస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీని తెలంగాణకు రానివ్వమన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు రాహుల్‌ను అడ్డుకుంటామని తెలిపారు. గోవాలో కాదు తెలంగాణలో డ్రగ్స్ పెరిగిపోతోందని.. నషా ముక్త్ భారత్ అనేది తెలంగాణ నుంచే ప్రారంభం కావాలని చెప్పుకొచ్చారు. జ్ఞానేష్ కుమార్‌తో బీజేపీకి ఏం సంబంధమని నిలదీశారు. నిరసనకారులపై ఎలాంటి దాడులు జరగలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముక్త్ భారత్.. త్వరలో జరగబోయే ఐదు రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ ఎక్కడా గెలవదని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీని కొత్తగా లాంచ్ చేయాలని చూస్తున్నారు కానీ ల్యాండ్ కావడం లేదంటూ ఎద్దేవా చేశారు. కేబినెట్ రద్దు చేసి మరీ.. స్పెషల్ ఫ్లైట్‌లో ఢిల్లీ వెళ్లాల్సిన అవసరం ఏముందని సీఎం సహా మంత్రులపై రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఈనెల 16న విశాఖలో వైసీపీ 'ఉత్తరాంధ్ర బీసీ గర్జన'

అమరావతి,

ఉత్తరాంధ్రలోని బీసీ వర్గాల గొంతుకను బలంగా వినిపించేందుకు వైసీపీ సిద్ధమైంది. ఇందులో భాగంగా ఈ నెల 16వ తేదీన విశాఖపట్నంలో 'ఉత్తరాంధ్ర బీసీ గర్జన' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ సభకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పార్టీకి చెందిన బీసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరుకానున్నారని తెలిపింది.ప్రధానంగా రెండు కీలక అంశాలపై ప్రభుత్వ విధానాలను ఎండగట్టడమే లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నట్లు వైసీపీ వర్గాలు తెలిపాయి. రిజర్వేషన్ల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం బీసీలను మోసం చేస్తోందని ఆరోపిస్తూ, ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళతామని వెల్లడించాయి. అదే సమయంలో రాష్ట్రంలో తమ పార్టీకి చెందిన బీసీ నేతలు, కార్యకర్తలపై జరుగుతున్న భౌతిక దాడులను, అన్యాయాలను ఈ వేదిక నుంచి తీవ్రంగా ఖండించాలని నిర్ణయించినట్టు తెలిపాయి.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో అలుపెరగని పోరాటం: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





తల్లిదండ్రులను కోల్పోయినా.. ఉన్నత చదువులు చదవాలనే మనస్విని ఆశయానికి అండగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు నిలిచారు.

10వ తరగతి చదువుతున్న మనస్విని ఉన్నత విద్యకు అయ్యే ఖర్చును 'కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్' ద్వారా భరిస్తానని హామీ ఇచ్చారు. తక్షణ అవసరాల కోసం ఆర్థికసాయం అందించారు. మనస్విని కలను నిజం చేస్తూ, భవిష్యత్తుకు భరోసాగా నిలిచిన మంత్రి గారి మానవత్వం ఎందరికో స్ఫూర్తిదాయకం.

**ఓటు హక్కును హరించే కుట్రలను సహించేది లేదు ఓటు చోరీపై దేశవ్యాప్త పోరాటం కొనసాగిస్తాం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బీజేపీ కార్యకర్తలా వ్యవహరిస్తున్నారుప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు సీబీఐ ఈడీ తర్వాత ఇప్పుడు ఎన్నికల కమిషన్‌ను అడ్డం పెట్టుకుంటున్నారు**

**ఓటు హక్కును కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత.. ఇది కాంగ్రెస్ పార్టీ కోసం కాదు, దేశ ప్రజాస్వామ్యం కోసం చేస్తున్న పోరాటం**

**ఢిల్లీలో సుప్రీంకోర్టు మార్చ్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

న్యూఢిల్లీ

ప్రజాస్వామ్యానికి ప్రాణం ఓటు.. ఆ ఓటు హక్కునే బలహీనపరిచే ప్రయత్నాలు జరిగితే దేశ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

ఓటు ప్రతి పౌరుడి గొంతుక అని, ఆ గొంతును ఎవరూ నొక్కేయలేరని స్పష్టం చేశారు. ఓటర్ల హక్కుల పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో సాగుతున్న పోరాటం ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్యమమని పేర్కొన్నారు.నేడు ఢిల్లీలో రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి పార్టీలు, యువత, పౌర సమాజ ప్రతినిధులు చేపట్టిన సుప్రీంకోర్టు మార్చ్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అజారుద్దీన్,వాకిటి శ్రీహరి, టిపీసీసీ మహేష్ గౌడ్,సీనియర్ నేత వి.హెచ్,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,మధుయాష్కీ గౌడ్,తదితరులతో కలిసి పాల్గొన్నారు.ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయంటూ..కాంగ్రెస్ జెండా పట్టుకొని ర్యాలీలో నిరసన వ్యక్తం చేసిన మంత్రి.. ఓటర్ల హక్కులను కాపాడాలని, ూ×= ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును గౌరవించాలని, శాంతియుతంగా తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్న వారి గొంతును అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.

సీబీఐ, ఈడీ తర్వాత ఇప్పుడు ఎన్నికల కమిషన్‌ను అడ్డం పెట్టుకుంటున్నారుగత 12 ఏళ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికార వ్యవస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం



ఉపయోగించుకుంటోందని మంత్రి విమర్శించారు. మొదట సీబీఐ, ఈడీ వంటి సంస్థలను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురిచేశారని, ఇప్పుడు ఎన్నికల కమిషన్‌ను కూడా అదే తరహాలో ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వ్యవహారశైలి స్వతంత్రంగా వ్యవహరించాల్సిన రాజ్యాంగ సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉందని, ఆయన బీజేపీ కార్యకర్తలా పనిచేస్తున్నారనే భావన ప్రజల్లో కలుగుతోందని అన్నారు.ఎన్నికల కమిషన్‌లో నిర్ణయాలు, భిన్నాభిప్రాయాలపై కూడా పారదర్శకత ఉండాలని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాల్సిన బాధ్యత కమిషన్‌పైనే ఉందని, ఆ నమ్మకం దెబ్బతింటే ప్రజాస్వామ్య వ్యవస్థకే నష్టం జరుగుతుందని స్పష్టం చేశారు.

ఓటు చోరీ ఆరోపణలపై దేశం సమాధానం కోరుతోంది

ఓటర్ల జాబితాల నుంచి పెద్ద సంఖ్యలో ఓట్లు తొలగిస్తున్నారంటూ వస్తున్న ఆరోపణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని మంత్రి అన్నారు. దేశంలో 13 కోట్ల ఓట్లు తొలగించారన్న ఆరోపణలను ప్రస్తావిస్తూ, అర్హులైన ఒక్క ఓటరికి కూడా అన్యాయం జరగకూడదని, ప్రతి ఓటు విలువను కాపాడాలని డిమాండ్ చేశారు. దళితులు, మైనార్టీలు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజల ఓటు హక్కుకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ, తమిళనాడులో ఎం.కె. స్టాలిన్ ఓటమి రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ, ఎన్నికల ప్రక్రియపై అనుమానాలు, ఓటు చోరీ ఆరోపణలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందని గుర్తుచేశారు.

హామీలతో అధికారంలోకి వచ్చి.. ప్రజలను విభజించే రాజకీయాలు

నల్లధనాన్ని వెనక్కి తీసుకొచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని మంత్రి విమర్శించారు. ప్రజల అసలు సమస్యలపై దృష్టి సారించకుండా కుల, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. మూడోసారి అధికారంలోకి రావడానికి కూడా అధికార సంస్థలను, దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకున్నారంటూ విమర్శలు గుప్పించారు.ప్రతిపక్ష నేతలపై అక్రమ అరెస్టులు, కేసుల పేరుతో ఒత్తిడి తీసుకురావడం ద్వారా ప్రజల తరఫున ప్రశ్నించే గొంతులను అణచివేయాలని చూస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించడం తప్పు కాదని ప్రశ్నించే హక్కే ప్రజాస్వామ్యానికి అసలైన బలమని పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటం ఆగదు

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌పై తమ అభ్యంతరాలు, డిమాండ్లు నెరవేరే వరకు రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటం కొనసాగుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు ఢిల్లీకి వచ్చి ఈ ఉద్యమంలో పాల్గొనడం ప్రజాస్వామ్య పరిరక్షణ పట్ల తమ నిబద్ధతకు నిదర్శనమన్నారుఇది కాంగ్రెస్ పార్టీ కోసం చేస్తున్న పోరాటం కాదు.. రేపటి తరాల భవిష్యత్తు కోసం, ప్రతి పౌరుడి ఓటు హక్కు కోసం, దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం చేస్తున్న పోరాటం. ఒక పేదవాడి ఓటైనా, ఒక దళితుడి ఓటైనా ఒక మైనార్టీ ఓటైనా ప్రతి ఓటుకు సమానమైన విలువ ఉండాలి ప్రజల తీర్పును ప్రభావితం చేసే ప్రయత్నాలను దేశం సహించదు అని మంత్రి పేర్కొన్నారుప్రజల హక్కుల పరిరక్షణలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ప్రజలతో కలిసి పోరాడుతాయని చెప్పారు. దేశానికి ప్రజాస్వామ్య విలువలను గౌరవించే, ప్రజల సమస్యలకు జవాబుదారీగా ఉండే నాయకత్వం అవసరమని, రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు




బాలికలకు సమాన అవకాశాలు కల్పిద్దాం
వారి కలలకు రెక్కలు తొడిగి,
సమాజ అభివృద్ధికి బాటలు వేద్దాం.
అంతర్జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు

## రాజు కాదు రారాజు మా మధన్న

రాజైన సేవకుడిలా పని చేస్తాడు దేవరకద్ర ప్రతి ఇంటికి పెద్ద బిడ్డగా తోడుంటాడు! రాజు కాదు రారాజు మా మధన్న

అధికారం చూసి అహంకరించే రాజు కాదు ప్రజల కష్టాలు చూసి కదిలిపోయే రారాజు మా మధన్న

ప్రతి ఇంటికి పెద్ద బిడ్డ

పదవులు ఉన్నా లేకపోయినా.. దేవరకద్రలో ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకులా అండగా నిలిచే ఏకైక నాయకుడు మా మధన్న

కష్టమొస్తే నేనున్నానంటూ ముందుకొచ్చే పెద్దన్న నిరుపేదల పాలిట కల్పవృక్షం మా మధన్న

దేవరకద్ర గడ్డ మధు అన్న అడ్డా నిరంతరం ప్రజల సేవలో తరించే నిఖార్సైన నాయకుడు

సింహానికి వేట నేర్పక్కర్లేదు మా మధు అన్నకు ప్రజా సేవ నేర్పక్కర్లేదు దేవరకద్ర సింగం మా మధన్న

ప్రజల కన్నీళ్లు తుడవడమే ధ్యేయం వారి చిరునవ్వే అన్న ఆశయం

ఎన్ని ఆటంకాలు ఎదురైనా ప్రజల కోసం అడుగు వెనక్కి వేయని సిసలైన నాయకుడు మా మధన్న

దేవరకద్ర ఆశాకిరణంలి

దేవరకద్ర భవిష్యత్తుకు భరోసా ప్రతి యువకుడికి స్ఫూర్తి ప్రదాత మా మధన్న

పేరులోనే కాదు చేసే ప్రతి పనిలోనూ మహారాజు మా మధన్న

**ఢిల్లీలో శ్రీ రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో ఇండియా కూటమి పార్టీలు యువత పౌర సమాజ ప్రతినిధులు చేపట్టిన సుప్రీంకోర్టు మార్చ్‌లో రాష్ట్ర మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు పాల్గొన్నారు ఎన్నికల ప్రక్రియలో అక్రమాలను నిరసిస్తూ ఓటర్ల హక్కులను కాపాడాలని సర్ ప్రక్రియను తక్షణమే నిపివేయాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా మంత్రి గారు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనల గొంతును అణచివేయడం సమంజసం కాదని స్పష్టం చేశారు**









అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# రాజ్యాంగం మారాలి!

సర్ వెరిఫికేషన్ పట్ల, కొత్త ఓటర్ల నమోదు పట్ల ఏకపక్ష నిర్ణయాల తో 13కోట్ల ఓట్లను తొలగించి ఎన్నికల్లో ఎన్‌డిఎకి ప్రయోజనం చేకూర్చటమే లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎన్నికల సంఘం ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు, కాక్రోస్ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నాయి. సిఇసి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఆయన ఏకపక్ష నిర్ణయాలపై దాఖలైన పిటిషన్లపైన సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించింది. సిఇసి నిర్ణయాలు పార్లమెంటరీ ఎన్నికల బూటకాన్ని మరొక సారి వెల్లడించింది. దేశంలోని ఎన్నికల వ్యవస్థ ఎంతో ప్రజాస్వామ్యం, పవిత్రమైనదిగా ప్రచారం చేస్తున్న




పాలక పార్టీలు, ఆ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంగా మోడీ, సిఇసి చేయడంద్వారా పార్లమెంటరీ ప్రజాస్వామ్య డొల్లతనం బయటపడింది.

సిఇసి రాజీనామా ఉద్యమ నేపథ్యంలో దేశంలో పార్లమెంటరీ 'ప్రజాస్వామ్యం' అమలు జరుగుతున్న తీరు ఏమిటన్నది ప్రశ్నించుకోవాలి. అధికార మార్పిడి జరిగిన తర్వాత మొదటి సాధారణ ఎన్నికల దగ్గరనుండి నేటివరకు పాలక పార్టీలు, ప్రభుత్వాలు ఎన్నికల్లో గెలవడానికి డబ్బులు, రౌడీయిజం, రిగ్గింగ్, కులం, మతం, ప్రాంతం అన్నిటినీ ఉపయోగించాయి. సెక్యులరిజం జపిస్తూనే నైపుణ్యంగా వీటిని కాంగ్రెస్ ఉపయోగించుకుంది. యుపిఎ ప్రభుత్వ వైఫల్యం నేపథ్యంలో హిందూ మతం, హిందువుల పేరుతో మతోన్మాదాన్ని బిజెపి రెచ్చగొడుతూ అధికారం లోకి వచ్చింది. నేడు ప్రజల మధ్య మత విద్వేశాలను ప్రేరేపిస్తున్నది. డబ్బులు, రిగ్గింగ్, కులం, మతం ఉపయోగించకుండా ఎన్నికల్లో గెలవలేని పరిస్థితిని పాలక పార్టీలకు ఏర్పడింది. ఒక వైపున మత విద్వేసాలు రెచ్చగొడుతూ, మోడీ నాయకత్వాన ఉన్న ఎన్‌డిఎ ప్రభుత్వం ఎన్నికలను తన ఇష్టానుసారంగా జరిపించుకోవడానికి ఎన్నికల కమిషన్ సభ్యులను ఎన్నుకునే విధానాన్ని తన గుప్పెట్లో పెట్టుకుంది. 'ఓటు' ఉద్యమంలో అగ్రహీరోల అడ్రెసెక్కడ?! ఆ విధంగా ఏర్పడిందే నేటి ప్రధాన ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎన్నిక. అలా ఎన్నికైన ప్రధాన ఎన్నికల కమిషనర్ మోడీ ప్రభుత్వ ప్రయోజనాలకు అనుకూలమైన నిర్ణయాలే చేస్తాడు, చేశాడు. 'సర్' అమలు తీరు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ, ఓట్ల తొలగింపు ఏకపక్ష నిర్ణయాలు అందులో భాగంగా జరిగిందే. ఆయన మాతో సంప్రదించకుండా, మా అభిప్రాయాలు తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని మిగతా ఇద్దరు సభ్యులు చెప్పింది బయటకు రావడం ప్రస్తుత ఆందోళనకు కారణమైంది. సిఇసి రాజీనామా డిమాండ్‌లో ప్రయోజనం పాక్షికంగా ఉన్నా, ఆమేరకు దానికి మద్దతు ఇవ్వాలి. ఎన్నికల్లో విచ్చలవిడి డబ్బు వినియోగం, మద్యం, అధికారులను ప్రభావితం చేయడం నిరంతర ప్రక్రియగా ఉంది.సామాన్యుడికి ఎన్నికల్లో పోటీ చేయడమనే ఆలోచనే రావడం లేదు. ప్రస్తుత ఎన్నికల విధానం సంపన్న వర్గాలకే పరిమితంగా ఉంది. అలాంటప్పుడు జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరడమే సరిపోదు. ఎందుకంటే, భారత రాజ్యాంగంలో ఎన్నికల వ్యవస్థ ఒక భాగం. ఎన్నికలసమాచారం చూడండి ట్రంప్ ఎన్నికల 'ట్రిక్' ౼ాఎజవతీఅంవఎవత్ దానికి రాజ్యాంగం, దాని ప్రతినిధి అయిన ప్రభుత్వం రక్షణగా ఉంటుంది. అందువల్ల రాజ్యాం గం సమూలంగా మార్పు చెందకుండా ఎన్నికల వ్యవస్థ ప్రజాస్వామికంగా ఉండదు.రాజ్యాంగ మార్పును సిజెపి కోరుకోకపోగా సమర్థస్తున్నది. సిఇసి పరిణామాల నేపథ్యంలో ఎన్నికల వ్యవస్థ బూటకత్వాన్ని బట్టబయలు చేయాలి. కాంగ్రెస్, ఇతర పాలక పార్టీలు ఆ పని చేయవు. కాక్రోచ్ జనతా పార్టీ నాయకుడు అభిజిత్ దీప్కే, విద్యార్థి నాయకురాలు నేహాబోరాలు కూడా సిఇసి రాజీనామాకే ఎందుకు పరిమితమవుతున్నారు. దేశ మౌలిక సమస్యల గురించి ఆందోళనకు పిలుపు ఎందుకు ఇవ్వడం లేదు.దేశ మౌలిక సమస్యలు పరిష్కారం కాకుండా, ఎన్నికల విధానంలో మౌలిక మార్పులురావు.దేశంలో నిరుద్యోగం, అవినీతి, పేదరికంతో యువత, విద్యార్థులు, గ్రామీణ పేదలు సతమతమవుతున్నారు. రాజ్యాంగతెలుసుకోండి ౼ాశ్రీంశీ =ఝుఎ – 'హిందూ సంస్కృతి' ఇదేనా? యువత ఈ సమస్యల వైపు కదిలినప్పుడే ఉద్యమానికి సరైన పునాది ఏర్పడుతుంది.కాక్రోచ్ జనతా పార్టీకి ఈ అవగాహన ఉన్నట్లులేదు. తమ డిమాండ్ నెరవేరితే దాని కార్యాచరణ ఆగిపోతున్నది. ఇది ఉద్యమ విధానం కాదు. ఉద్యమానికి పునాదిగా విద్యార్థి, యువజన, గ్రామీణ పేదలు, కార్మిక వర్గం ఉండాలి. ఈ అవగాహన కాక్రోచ్‌కు లేదు. దేశంలో నెలకొన్న ఆర్థిక, రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రధాన ఎన్నికల అధికారి రాజీనామాను డిమాండ్ చేస్తూనే, ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థ కోసం, ఉద్యోగ, ఉపాధి కోసం, పేదరికం తొలగింపు కోసం యువత, విద్యార్థులు గ్రామీణ, పట్టణ పేదలతో కలిసి రాజ్యాంగం సమూల మార్పు కోసం ఉద్యమించాలి.

## ఆరోగ్య బీమా సంస్థలపై పాలసీదారుల ఆగ్రహం

న్యూఢిల్లీ :

అనారోగ్యం పాలయినప్పుడు అత్యవసర సమయంలో వైద్య బీమా ఉంటే ఎంతో ధీమాగా ఉంటుందని పాలసీలు కొనుగోలు చేసిన వారికి అంతిమంగా నిరాశనే ఎదురవుతోంది. హాస్పిటల్‌లో చేరిన తర్వాత అడ్డగోలు షరతులు పెట్టి.. బీమా వర్తింపునకు సంబంధిత సంస్థలు మోకాలడ్డు వేస్తోన్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. వైద్య బీమా కంపెనీలపై ఫిర్యాదులు దాదాపు రెట్టింపు కావడమే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాది జూన్‌తో ముగిసిన రెండవ త్రైమాసికంలో బీమా ఉత్పత్తులపై ఫిర్యాదులు 45 శాతం పెరిగాయని.. ఇందులో ఎక్కువగా ఆరోగ్య బీమా పాలసీలపైనే ఉన్నాయని 'ఇన్సూరెన్స్ సమాధాన్' తన 2025 రిపోర్ట్‌లో వెల్లడించింది. బీమా రంగంలోని తీరుతెన్నులను విశ్లేషిస్తూ ఆ సంస్థ ఓ నివేదికను విడుదల చేసింది. ఆ వివరాలు.. ఫిర్యాదులు దాఖలు చేయడంలో 31 నుండి 40 సంవత్సరాల వయస్సు గల పాలసీదారులు అత్యంత చురుకుగా ఉన్నారు. దేశంలోఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 16 శాతం ఫిర్యాదులు చోటు చేసుకున్నాయి. పాలసీదారులకు తప్పుగా విక్రయించడం, క్లెయిమ్ వివాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఈ ఏడాది మార్చితో ముగిసిన మొదటి త్రైమాసికంలో 684 ఫిర్యాదులు నమోదు కాగా, రెండవ త్రైమాసికంలో 974 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇది 45 శాతం పెరుగుదల. వివాదాస్పద క్లెయిమ్‌ల విలువ రూ. 83.5 కోట్ల నుండి రూ. 119.5 కోట్లకు పెరిగింది. ఇది 43 శాతం కంటే ఎక్కువ పెరగడం ఆందోళనకరం.

### తప్పుగా విక్రయించడం..

తప్పు దారి పట్టించే బీమా ఉత్పత్తుల విక్రయాలపై ఫిర్యాదులు 11.2 శాతం పెరిగాయి. ఇందులో ఆరోగ్య బీమా ఫిర్యాదులు 68 శాతం పెరగ్గా.. జీవన బీమాపై 25.5 శాతం, సాధారణ బీమాపై 6.9 శాతం చొప్పున ఫిర్యాదులు పెరిగాయి. ఎండోమెంట్ పాలసీలు అత్యంత తప్పుగా విక్రయించిన వాటిలో ఎక్కువగా ఉన్నాయి. ఇవి పాలసీదారులను జరిమానాలు, తక్కువ రాబడి, మూలధన క్షీణతకు గురిచేస్తున్నాయని పాలసీదారులు ఫిర్యాదు చేశారు. పాలసీదారులు, ముఖ్యంగా యువ తరాలు, తమ హక్కుల కోసం నిలబడుతున్నారని ఇన్సూరెన్స్ సమాధాన్ సహవ్యవస్థాపకురాలు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శిల్పా అరోరా తెలిపారు. ఏజెంట్లపై అధిక కమిషన్లు, విక్రయ ఒత్తిడి కారణంగా తప్పుదారి పట్టించే విక్రయ ఫిర్యాదులు పెరుగుతున్నాయన్నారు.



# సెల్ఫ్ డ్రైవింగ్ ఆటో

## స్వయంగతి పేరిట ప్రవేశపెట్టిన ఒమెగా సీకి మొబిలిటీ

న్యూఢిల్లీ :

సెల్ఫ్ డ్రైవింగ్‌తో ఎలక్ట్రిక్ ఆటో వచ్చేసింది. దీనిని డ్రైవ్ చేయడానికి ఇక డ్రైవర్లు అవసరం లేదు. ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ తయారీ సంస్థ ఒమెగా సీకి మొబిలిటీ దేశంలో తొలి సెల్ఫ్-డ్రైవింగ్ ఆటోను పరిచయం చేసింది. 'స్వయంగతి' పేరిట ఈ ఆటోను లాంఛనంగా ప్రవేశపెట్టింది. ఈ కొత్త మోడల్ ప్యాసింజర్ వెర్షన్ ధర రూ.4 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం కాగా.. కార్గో వెర్షన్ రూ.4.15 లక్షలకు (ఎక్స్ షోరూమ్) లభించనుంది. ముందస్తు బుకింగ్స్ ప్రారంభమయ్యాయని, డెలివరీలు త్వరలో మొదలవుతాయని కంపెనీ ప్రకటించింది. స్వయంగతి ఆటో.. 10.3 కెడబ్ల్యుహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఫుల్ ఛార్జ్ చేస్తే గరిష్టంగా 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించొచ్చు. అయితే ఈ వాహనానికి అవసరమైన ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై కంపెనీ ఇంకా వివరాలు వెల్లడించలేదు.

ఇందులో కంపెనీ ఇవి ప్లాట్‌ఫాంతో పాటు ఎఐ ఆధారిత అటానమీ సిస్టమ్ ఉంది. లైడార్ టెక్నాలజీ, జిపిఎస్, 6 కిలోమీటర్ల దూరం వరకు అడ్డంకులను గుర్తించే సెన్సర్లు, మల్టీ సెన్సర్ నావిగేషన్, రిమోట్ సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. డ్రైవర్ లేకుండానే ముందుగానే మ్యాప్ చేసిన మార్గంలో ప్రయాణించగలదు. మొదటి దశ పరీక్షలు విజయవంతం కాగా.. రెండో దశ పరీక్షలు త్వరలో నిర్వహిస్తామని సంస్థ చెప్పింది. ఇందులో భాగంగా వివిధ ప్రాంతాల్లో నియంత్రిత కమర్షియల్ ఆపరేషన్లు ప్రారంభం కానున్నాయి. విమానాశ్రయాలు, టెక్ పార్కులు, గేటెడ్ కమ్యూనిటీలు, పారిశ్రామిక ప్రాంతాలు, స్మార్ట్ సిటీల్లో స్వయంగతి ఆటోలను ప్రవేశపెట్టే యోచనలో కంపెనీ ఉంది. రాబోయే రెండేళ్లలో 1,500 సెల్ఫ్ డ్రైవింగ్ త్రీ-వీలర్లను ఉత్పత్తి చేయాలని ఒమెగా సీకి ప్రణాళికలు వేసింది. భారత రవాణా రంగంలో స్వయంగతి ఆవిష్కరణ కీలకమైందని కంపెనీ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ ఉదరు నారాంగ్ తెలిపారు. 'ఎఐ, లైడార్, ఆటానమస్ నావిగేషన్ వంటి అత్యాధునిక టెక్నాలజీని భారత్‌లోనే అభివృద్ధి చేసి, అందరికీ అందుబాటులో ఉండే ధరలో తీసుకొచ్చాం' అని తెలిపారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

## భారత్ వృద్ధిరేటు అంచనాలు తగ్గింపు

న్యూఢిల్లీ :

భారత్ వృద్ధిరేటు అంచనాలను ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఎడిబి) తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ వృద్ధిరేటు 6.5 శాతంగా ఉండొచ్చని ఆసియాన్ డెవలప్‌మెంట్ ఔట్‌లుక్ నివేదిక వెల్లడించింది. ఈ యేడాది ప్రథమార్థంలో 7.8 శాతం వృద్ధిరేటు నమోదు చేసినా.. ద్వితీయార్థంలో అదికాస్త తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.మెరుగైన వినియోగం, ప్రభుత్వ వ్యయం కారణంగా 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో జిడిపి వృద్ధిరేటు 7.8 శాతంగా నమోదైంది. అయితే అమెరికా ప్రభుత్వం విధించిన సుంకాల ప్రభావం ఎగుమతులపైనా పడుతుందని, అందువల్లే ఈ ఆర్థిక సంవత్సరం రెండోభాగంతో పాటు వచ్చే ఏడాదిలోనూ వృద్ధి రేటు తగ్గనుంది. అయితే స్థిరమైన దేశీయ డిమాండ్, సేవారంగ ఎగుమతులు సుంకాల ప్రభావాన్ని కాస్త తగ్గించొచ్చని నివేదికలో పేర్కొంది. ఇతర దేశాలకు ఎగుమతులు పెరగడం, జిడిపిలో వాటి వాటా తక్కువగా ఉండటం కలిసొస్తుందని తెలిపింది. ఇక, బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్యలోటు 4.4 శాతం. అయితే అప్పుడు జిఎస్‌టి కోతలను అందులో ఎక్కడా ప్రస్తావించలేదు. ఈ కోతలతో పన్ను ఆదాయం కొంతమేర తగ్గి, ద్రవ్యలోటు పెరిగేందుకు కారణమవుతుందని ఈ నివేదిక అంచనా వేసింది.



# జర్నలిస్టుల సమస్యల కోసం ప్రెస్ క్లబ్ కార్యాచరణ ప్రణాళిక






హైదరాబాద్, అక్టోబర్ 11: జర్నలిస్టులకు మౌలిక వసతులు కల్పించడంతోపాటు, వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సోమాజిగూడ లో ఆదివారం నాడు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు ఎస్. విజయకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రెస్ క్లబ్ సీనియర్ జర్నలిస్టులు, సభ్యులు హాజరయ్యారు. ఏడాది కాలంలో మరణించిన ప్రెస్ క్లబ్ సభ్యులకు సర్వసభ్య సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.ప్రెస్ క్లబ్ స్థలం లీజు వెంటనే కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రెస్ క్లబ్ ఏజీఎం ఏకగ్రీవంగా తీర్మానించింది. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని దీనికోసం అన్ని జర్నలిస్టు సంఘాలను, యూనియన్లను కలుపుకొని కార్యాచరణ ప్రణాళిక అమలు చేసేందుకు కార్యవర్గం తీర్మానం ఆమోదించింది. అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని, వయోధిక పాత్రికేయులకు పెన్షన్లను ఇవ్వాలని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వంపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ప్రెస్ క్లబ్ ఏజీఎం తీర్మానించింది. ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల, ఉపాధ్యక్షులు ఏ.రాజేష్, అరుణ అత్తలూరి, సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్ , వర్ధిల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు ముత్యాల సత్తిబాబు, ఎం. రమాదేవి, రచన ముదుంబై, వనం.నాగరాజు, ఎన్. శ్రీనివాస్ రెడ్డి, అమిత్ బట్టు, అశోక్ దయ్యాల, రాజేశ్వరి కళ్యాణం, శంకర్ శిగ సర్వసభ సమావేశంలో పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్టులు దేవులపల్లి అమర్, ఆర్ .శైలేష్ రెడ్డి, దిలీప్ రెడ్డి, రవి కాంత్ రెడ్డి సహా యూసుఫ్ బాబు తదితరులు హాజరయ్యారు. మరణించిన ప్రెస్ క్లబ్ సభ్యుడి కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయం తక్షణం అందజేయాలని ప్రెస్ క్లబ్ సర్వసభ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సీనియర్ పాత్రికేయులు, జర్నలిస్టు నాయకులు దేవులపల్లి అమర్ ను ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రెస్ క్లబ్ పాలకమండలి శాలువతో సత్కరించింది.





చిట్యాల మండలం గోపాలాయపల్లి గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన తిరునెల్వేలి తాటి బెల్లం టీ ఔ కాఫీ షాప్ ను నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం గారి తనయుడు వేముల విపుల్ గారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వేముల విపుల్ గారు షాప్ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## మాన్విత రెడ్డి చిత్రపటానికి శ్రద్ధాంజలి

ఇటీవల అకాల మరణం చెందిన శ్రీ కందిమల్ల లక్ష్మారెడ్డి గారి కుమార్తె మాన్విత రెడ్డి గారి



ఇష్టబంతి కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు శ్రీ భాస్కర్ రావు గారు, శ్రీ విజయసింహారెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర విజయ డెయిరీ మాజీ చైర్మన్ శ్రీ గుత్తా అమిత్ రెడ్డి గారు, మాజీ జడ్పీటీసీ శ్రీ అబ్బిడి కృష్ణారెడ్డి గారు తదితరులు మాన్విత రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాన్విత రెడ్డి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.





ప్రభుత్వ ఉన్నత పాఠశాల జే బి ఎస్ విద్యార్థులు ఇటీవల మేకల అభినవ్ స్టేడియం , నల్లగొండ లో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్సజిఎఫ్ నిర్వహించిన హాకీ టోర్నమెంట్ లో ఉన్నత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి ఎస్స జి ఎఫ్ గేమ్స్ కి ఎంపిక కాబడ్డారు. అండర్ -14 బాలురు 1 ఎమ్ డి సిద్దిక్ 2 ఎమ్ డి అర్ఫాన్ 3 జాన్సన్ అండర్ 14 బాలికలు 1 జార అంజం 2 ఆసియా

అండర్ 17 బాలురు 1 ఎమ్ డి రెహాన్ 2 ఎమ్ డి అతిఫ్ అండర్ 17 బాలికలు 1 జే సిరి 2 వి ద్రాక్షిత 3 చిత్రలేఖ 4 పూజిత హాకీ ఆట లో మంచి శిక్షణ పొంది సెలెక్ట్ అయిన పై విద్యార్థులను జీదీూ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీ. కే రామకృష్ణ , పీడీ ఎమ్ డి అలీమ్ మరియు పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. సెలెక్ట్ అయిన విద్యార్థులు అందరూ కూడా త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి ఎస్స జి ఎఫ్ గేమ్స్ లో కూడా మంచి ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో సెలెక్ట్ కావాలని ఆకాక్షించారు.



నకిరేకల్ నియోజకవర్గం

ఈరోజు నార్కట్ పల్లి పల్లివివేరా హోటల్ లో రోడ్డు భవనాల సినిమాటోగ్రాఫ్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని మర్యాదపూర్వక కలిసిన

దైద రవీందర్ గారు

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు



నకిరేకల్ నియోజకవర్గం

ఈరోజు నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఆఫీసర్స్ కాలనీ చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ముకుందం గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థిక దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన దైద రవీందర్ గారు

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

గార్లపాటి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఒక స్నేహితుని మరణం స్నేహానికి మారుపేరుగా నిలిచిన స్నేహితులు డిఎస్పీ ఆదినారాయణ

స్నేహం అంటే బ్రతుకున్నప్పుడే కాదు మరణం తర్వాత కూడా ఆదర్శంగా ఉందరని నిరూపించిన నిజమైన స్నేహితులు డిఎస్పీ









స్నేహితుని దశ దిన రోజు అంత వారై అందరికీ ఆదర్శంగా నిలిచారు

ప్రతి ఒక్కరు కూడా హెల్మెంట్ ధరించండి మీ ప్రాణాలను

### కాపాడుకోండి డిఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలం వేపలగడ్డ లోని రూంకు సత్యనారాయణ ఇటీవల బైక్ పై వెళుతూ కుక్క అడ్డు రావడంతో డివైడర్ కి గుద్ది అక్కడికి అక్కడ మృత్యువు వడిలోకి వెళ్లారు,ఇట్టి విషయం తెలిసి స్నేహితులు శోక సంద్రంలో మునిగారు స్నేహితుని మరణం తట్టుకోలేక పోయారు ఈ రోజు దశ దిశ కార్యక్రమము అంతా తమై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఇట్టి కార్యక్రమానికి కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,సిఐలు,యస్.ఐలు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమములో ముందుగా డిఎస్పీ సత్యనారాయణ చిత్ర పటం కి పూలమాల వేసి నివాళు లర్పించి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా తప్పకుండా హెల్మెంట్ ధరించాలని లేని పక్షంలో అనుకోకుండా యాక్సిడెంట్స్ జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంది,అదే విధంగా సత్యనారాయణ స్నేహితులు స్నేహానికి ఆదర్శంగా నిలిచారని,స్నేహితుని పట్ల ప్రేమ అనురాగాలతో దశ దిన కార్యక్రమము చేయడం నిజంగా చాలా సంతోషకరం నిజమైన స్నేహానికి అర్థం పరమార్థం చూపించారని తెలిపారు అందరూ స్నేహితులు కూడా వీరి లాగే కష్టం వచ్చినప్పుడు ముందుండి నడిపించాలని తెలిపి అనంతరం సత్యనారాయణ తల్లితండులను కుటుంబ సభ్యులను డిఎస్పీ ఆదినారాయణ పరామర్శించారు ఇట్టి కార్యక్రమములో ,1టౌన్ సిఐ జితేందర్,2టౌన్ సీఐ ఖాసిం,3టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి,యస్.బి సిఐ రాయల వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ యస్,ఐ గడ్డం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీలో ఇండియా కూటమి మహాధర్నా బయలుదేరిన మంత్రి సీతక్క గారు భారత రాజ్యాంగం ను ప్రజాస్వామ్యం ను కాపాడుకుందాం

ఓటు చోరీ చేసిన జ్ఞానేష్ జీ రాజీనామా చేయాలి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ(సర్ ప్రక్రియలో భారీ ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీ ఇ సీ ) జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని ఇండియా కూటమి డిమాండ్ చేస్తోంది.

ఇండియా కూటమి పిలుపు మేరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న మహాధర్నాలో పాల్గొనేందుకు ఈరోజు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ఔ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారితో పాటుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవ పైడాకుల అశోక్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ లతో పాటుగా పలువురు కాంగ్రెస్ ముఖ్య నేతలు హస్తినకు బయలుదేరారు



ఆడపిల్ల అంటే కేవలం బాధ్యత కాదు... భవిష్యత్తును మార్చగల శక్తి!.బాలికలకు నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు, ఆత్మవిశ్వాసం, స్వేచ్ఛ కల్పిస్తే వారు తమ జీవితాల్లోనే కాదు... సమాజంలోనూ, ప్రపంచంలోనూ అద్భుతమైన మార్పులు తీసుకురాగలరు..అందరికీ అంతర్జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు

మీ

శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్



# ప్రతి నీటి బొట్టునూ కాపాడుకోవాలి

**తక్కువ పెట్టుబడితో అధిక లాభాలిచ్చే పంటల సాగుకు ప్రాధాన్యం**

**రైతులకు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచన**

నల్లగొండ పగిడిమర్రి, సెప్టెంబర్ 12 ( అన్వేషనేత్రం ): ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ప్రతి నీటి బొట్టునూ పొదుపుగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచించారు. నీటి లభ్యత, భూమి స్వభావానికి అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలిచ్చే పంటల సాగుకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. రానున్న 300 రోజులపాటు నీటి వినియోగంపై అప్రమత్తంగా





ఉండాలని పిలుపునిచ్చారు.

పగిడిమర్రి గ్రామంలోని రైతు వేదికలో సోమవారం తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతునేస్తం' వీడియో సమావేశం అనంతరం కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడారు. నాగార్జునసాగర్‌లో సాగునీటి లభ్యత పరిమితంగా ఉన్న నేపథ్యంలో చెరువులు, కాలువలు, బోరుబావుల్లో అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. అవసరమైన మేరకే నీటిని వాడుతూ వృథాను అరికట్టాలని స్పష్టం చేశారు.

భూమి స్వభావం, నీటి లభ్యతను బట్టి పెసలు, మినుములు, కందులు, పొద్దుతిరుగుడు, నువ్వులు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. పండ్లు, కూరగాయల సాగు వంటి ప్రత్యామ్నాయాలపైనా రైతులు దృష్టి సారించాలన్నారు. రైతులు పరస్పరం చర్చించుకుని ప్రత్యామ్నాయ పంటలపై తమ అభిప్రాయాలను తెలియజేస్తే, వాటిని ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు.

జూన్, జూలై నెలల వరకు నీటిని పొదుపుగా వినియోగిస్తూ అప్రమత్తంగా ఉండాలని, సమష్టి కృషితో నీటి ఎద్దడిని అధిగమించాలని కలెక్టర్ కోరారు. వ్యవసాయ పనులు లేని సమయంలో ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకుని కూలీలు జీవనోపాధి పొందవచ్చని తెలిపారు. రైతులకు అవసరమైన తుంపర సేద్య పరికరాలు తదితర వ్యవసాయ ఉపకరణాల వివరాలను తెలియజేస్తే, ప్రభుత్వ సహకారంతో వాటిని సమకూర్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఐదు రైతు సమూహాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శేఖర్, విద్యుత్తు శాఖ పర్యవేక్షక ఇంజినీరు, తహసీల్దారు పద్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేద రక్షిత, సర్పంచి నాగవెల్లి నాగమణి, సైదులు, వ్యవసాయ విస్తరణ అధికారి కీర్తన, జగల్‌రెడ్డి, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం

**సూర్యాపేట మార్కెట్‌లో దాడువాయిలు, హమాలీలు, స్వీపర్లు, ఆడకూలీలకు యూనిఫాంల పంపిణీ**

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్: 12 (అన్వేషనేత్రం):**

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ వారి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మార్కెట్ యార్డులో విధులు నిర్వహిస్తున్న దాడువాయిలు, హమాలీలు, స్వీపర్లు, ఆడకూలీలకు ఏకరూప దుస్తులు (యూనిఫాంలు) పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే రైతులకు, వ్యాపారులకు సేవలందించడంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మార్కెట్ యార్డులో రోజువారీ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఎండ, వానలను సైతం లెక్కచేయకుండా కష్టపడుతున్న కార్మికుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతామని తెలిపారు.

మార్కెట్ యార్డులో పనిచేసే కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మార్కెట్ అభివృద్ధితో పాటు అక్కడ పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. కార్మికులకు అవసరమైన సహకారం అందిస్తూ, వారి అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

కార్మికులకు యూనిఫాంల పంపిణీ చేయడం ద్వారా విధుల్లో ఏకరూపత, గుర్తింపు పెంపొందించడంతో పాటు వారిని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ పరిధిలో రైతులు, వ్యాపారులు, కార్మికులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కృషి



చేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలోమార్కెట్ కార్యదర్శి ఎండి ఫసియోద్దిన్, సిబ్బంది,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎం.డి. షఫీ ఉల్లా, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, అడ్తి అసోసియేషన్, అపరాల అసోసియేషన్, ట్రేడర్స్ అసోసియేషన్, మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, హమాలి కార్మికులు, స్వీపర్లు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.



# తెలంగాణ--హిరోషిమా బంధం మరింత బలోపేతం

**పరిశ్రమలు, సాంకేతికత, విద్యారంగాల్లో పరస్పర సహకారానికి కృషి: శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్**

**భారత్--జపాన్ స్నేహ సంబంధాల విస్తరణకు ప్రాధాన్యం: శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి**

**హైదరాబాద్, అక్టోబరు 12 ( అన్వేషనేత్రం):**

భారత్--జపాన్ మధ్య స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంతోపాటు తెలంగాణ, జపాన్‌లోని హిరోషిమా ప్రాంతాల మధ్య పారిశ్రామిక, సాంకేతిక, విద్యా రంగాల్లో సహకారాన్ని విస్తరించుకోవాల్సిన అవసరం ఉందని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థల బలోపేతానికి వివిధ దేశాల శాసనసభల మధ్య పరస్పర అవగాహన, సహకారం అవసరమని పేర్కొన్నారు. జపాన్‌లోని హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ, ప్రభుత్వ ప్రతినిధుల బృందం సోమవారం తెలంగాణ శాసనసభను సందర్శించింది. ఈ సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఇరు ప్రాంతాల మధ్య సంబంధాలు, అభివృద్ధి అవకాశాలపై చర్చించారు. తొలుత జపాన్ ప్రతినిధుల బృందానికి తెలంగాణ శాసనసభ తరఫున ఘన స్వాగతం పలికారు.

పెట్టుబడులు, ఉపాధికి విస్తృత అవకాశాలు

భారత్, జపాన్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాలు పరస్పర విశ్వాసం, గౌరవం, సహకారానికి నిదర్శనమని గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, పారిశ్రామిక అభివృద్ధి, క్రమశిక్షణ, పరిశోధనలు, నూతన ఆవిష్కరణల్లో జపాన్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. సమాచార సాంకేతికత, ఔషధ, వ్యవసాయ, విద్యా, వైద్య రంగాలతోపాటు మౌలిక సదుపాయాల అభివృద్ధిలో తెలంగాణ వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. హిరోషిమాతో పారిశ్రామిక, సాంకేతిక, విద్యా, సాంస్కృతిక రంగాల్లో సంబంధాలను మరింత విస్తరించుకోవాలని ఆకాంక్షించారు. రెండో ప్రపంచ యుద్ధంలో తీవ్ర విధ్వంసాన్ని ఎదుర్కొన్న హిరోషిమా.. అనంతరం పునర్నిర్మాణం, శాంతి, అభివృద్ధికి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ఆ ప్రాంత ప్రజల ఆత్మవిశ్వాసం, పట్టుదల, శాంతి సందేశం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి, సామరస్యం, సుస్థిర అభివృద్ధి సాధించేందుకు దేశాల మధ్య సహకారం కీలకమని చెప్పారు. శాసనసభల మధ్య జరిగే





సమావేశాలు శాసన ప్రక్రియలు, పరిపాలనా విధానాలు, ప్రజాస్వామ్య విలువలపై పరస్పర అవగాహనను పెంపొందిస్తాయని వివరించారు. హైదరాబాద్‌కు జపాన్‌లోని మియోషి నగరంతో ఉన్న సోదర నగర సంబంధాలు ఇరు ప్రాంతాల మధ్య సాంస్కృతిక, సామాజిక అనుబంధానికి నిదర్శనమన్నారు. తెలంగాణలో జపాన్ పెట్టుబడులు పెరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి సంస్థల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. ఈ పర్యటన భారత్--జపాన్ స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆధునిక సాంకేతికతతో అభివృద్ధికి బాటలు

భారత్, జపాన్ దేశాలకు చారిత్రక స్నేహ సంబంధాలు ఉన్నాయని, ప్రజాస్వామ్య విలువలు, శాంతి, అభివృద్ధికి రెండు దేశాలు ప్రాధాన్యమిస్తున్నాయని శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. తెలంగాణ, హిరోషిమా ప్రాంతాల మధ్య సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమలు, విద్య, పరిశోధనలు, నూతన ఆవిష్కరణల రంగాల్లో సహకారానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయిలో సమాచార సాంకేతికత, ఔషధ, జీవసాంకేతిక, పరిశోధన, పారిశ్రామిక రంగాలకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. జపాన్ పారిశ్రామిక సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. ముఖ్యంగా వాహన తయారీ, ఎలక్ట్రానిక్స్, అర్ధవాహక చిప్‌ల తయారీ, హరిత ఇంధనం, అధునాతన తయారీ రంగాల్లో జపాన్ సాంకేతిక నైపుణ్యాన్ని తెలంగాణ మానవ వనరులతో అనుసంధానిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబాలుగా నిలిచే శాసనసభలు ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన, జవాబుదారీతనాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. తెలంగాణ శాసనసభ, హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ మధ్య సభా నిర్వహణ, శాసన విధానాలు, కమిటీల పనితీరు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాల్లో అనుభవాలను పంచుకోవడం ప్రయోజనకరమని అన్నారు. ప్రతినిధుల పర్యటనలు, అధ్యయన కార్యక్రమాలు, పరస్పర చర్చలను విస్తరించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, సమయపాలన, సాంకేతిక నైపుణ్యం, విపత్తుల నిర్వహణలో జపాన్ అనుభవాల నుంచి నేర్చుకోవాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు హిరోషిమా సాగించిన ప్రస్థానం శాంతి, సహనం, మానవత్వం ప్రాధాన్యాన్ని చాటుతోందన్నారు. విద్యార్థులు, పరిశోధకులు, పారిశ్రామికవేత్తలు, సాంకేతిక నిపుణుల పరస్పర మార్పిడి కార్యక్రమాలను పెంచాలని సూచించారు. హైదరాబాద్--మియోషి సోదర నగర భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని, ఈ సమావేశం భవిష్యత్తులో తెలంగాణ--జపాన్ ప్రాంతాల మధ్య సహకారానికి బలమైన వేదికగా నిలవాలని ఆకాంక్షించారు.

ఈ సమావేశంలో శాసనమండలి ఉపాధ్యక్షుడు బండ ప్రకాష్, శాసనమండలి కార్యదర్శి నరసింహాచార్యులు, శాసనసభ కార్యదర్శి ఆర్. తిరుపతి, జపాన్ ప్రతినిధుల బృందం సభ్యులు, శాసనసభ, శాసనమండలి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



నకిరేకల్ నియోజకవర్గం కట్టంగూరు మండలం
ఈరోజు కట్టంగూరు మండలం
మీరసాయి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ చింతల కొండల్ రెడ్డి-రష్మీ గార్ల కుమారుడు కుమార్తె నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన
దైద రవీందర్ గారు
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి,



ఈరోజు ఇటీవల కాలంలో మరణించినటువంటి తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 11 వ వార్డు వాస్తవ్యులు జంజీరాల ప్రభాకర్ గారి కుటుంబానికి గత 30 సంవత్సరాలుగా కొనసాగుతున్నటువంటి నిరంతర ప్రక్రియలో భాగంగా వారి అన్నగారైన జంజిరాల శ్రీనివాస్ గారికి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం చేసినటువంటి పెద్దలు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు ఈ కార్యక్రమంలో నాయకులు జంజీరాల మనోహర్ , ఉపేందర్, మహేష్, రవి, విక్రమ్ మరియు మదర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



నకిరేకల్ నియోజకవర్గం కట్టంగూరు మండలం
ఈరోజు కట్టంగూరు మండలానికి చెందిన ముక్కాముల వెంకన్న యాదవ్ (కరెంటు లైన్ మెన్)+ఉాణజూ గారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన
దైద రవీందర్ గారు
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి
కట్టంగూరు మాజీ జెడ్పిటిసి సుంకరఅబోయిన నరసింహ యాదవ్
కట్టంగూరు గ్రామ సర్పంచ్ ముక్కామల శేఖర్ యాదవ్
మాజీ ఎంపిటిసి సత్తయ్య
కట్టంగూరు యూత్ కాంగ్రెస్ నాయకుడు లక్ష్మీనారాయణ గౌడ్ కాంగ్రెస్ నాయకులు వీరయ్య,శ్రీను, గోపి తదితరులు పాల్గొన్నారు



12/10/2026 రోజున తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక అంబేద్కర్ నగర్ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంగళపల్లి యాకయ్య గారి తండ్రిగారైన మంగళపల్లి వీరయ్య గారి మొదటి వర్ధంతి వేడుకలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు వారి వెంట రిటైర్డ్ సిఐ రామస్వామి, రిటైర్డ్ ఏఈ ప్రవీణ్, అర్వపల్లి, ఉప్పలయ్య మరియు యాకయ్య తదితరులు నివాళులర్పించడం జరిగింది





భగత్ సింగ్ కాలనీ వీధి నెంబర్ ఒకటి లో మంజుల వైఫ్ ఆఫ్ స్వామి నివాసం ఉంటున్న రూము అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం జరిగింది ఇది చూసిన బస్తీ వాసులు వెంటనే కాటూరి రమేష్ కు ఫోన్ చేసి భగత్ సింగ్ కాలనీ వీధి నెంబర్ ఒకటి లో అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం జరిగిందని తెలిపారు . తెలిసిన వెంటనే కాటూరి రమేష్ ప్రమాదం జరిగిన దగ్గరకి వెళ్ళి ఆకడ మొత్తం ప్రమాదాని పరిశీలించి స్థానిక మీూా దానం నాగేందర్ గారితో మాట్లాడి బాధితులకి ఆర్థిక సహాయం 10,000 రూపాయలు అందించి సంబంధిత అధికారులతో మాట్లాడి బాధితులకి న్యాయం జరిగేలా చూడాలని చెప్పడం జరిగింధి ఈ కార్యక్రమంలో పాల్గొన్న బస్తి వాసులు గుంటి వెంకటేష్ సాగర్. మోహన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు

# కట్టెబోయిన అనిల్ కుమార్ చేతుల మీదుగా నూతన చిన్ను రిషిక హోటల్ ప్రారంభోత్సవం





ఉనాగార్జునసాగర్ నియోజకవర్గం

తిరుమలగిరి సాగర్ మండలం సీతల్ తండా లో మెగావత్ నగేష్ నాయక్ గారి ప్రత్యేక ఆహ్వానమేరకు నూతన చిన్ను రిషిక హోటల్ని (బిర్యానీపాయింట్) ప్రారంభోత్సవం చేసి,శుభాకాంక్షలు తెలియజేసిన ూా.ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ గారు ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ యువత సెల్ఫ్ ఎంప్లాయి?మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించుకొని నాణ్యమైన సర్వీస్ అందించడం ద్వారా వ్యాపార అభివృద్ధి జరుగుతుంది అని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కేతావత్ బిక్ష నాయక్, కాంటెస్ట్ సర్పంచ్ మెగావత్ భాస్కర్ నాయక్, కాంటెస్ట్ సర్పంచ్ రమావత్ నగేష్ నాయక్, కాంటెస్ట్ సర్పంచ్ రాజు నాయక్, మెగావత్ హనుమ నాయక్, ఇస్లావత్ శ్రీరాములు, మెగావత్ రంగ్య నాయక్, ఇస్లావత్ కపురా నాయక్, మెగావత్ ముని నాయక్, నగేష్ నాయక్, రమావత్ అభి నాయక్, ధనావత్ బాల్కోటి నాయక్, మెగావత్ రాములు నాయక్, మెగావత్ నంగు నాయక్, మెగావత్ సోమ నాయక్, మెగావత్ శ్రీను నాయక్, గంగుల అంజి యాదవ్ , కుర్ర రామ్మూర్తి నాయక్, మోహన్ నాయక్, గంగుల లింగస్వామి యాదవ్, శశి, మన్నెం కోటి, పిట్టల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

## చిట్యాల పోలీస్‌స్టేషన్ తనిఖీలో యాదాద్రి జోన్ ఐజీ షాహనవాజ్ ఖాసిం ఆదేశం





నల్లగొండ, అక్టోబరు 12 ( అన్వేషనేత్రం) : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని యాదాద్రి జోన్ పోలీసు శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ షాహనవాజ్ ఖాసిం అధికారులను ఆదేశించారు. చిట్యాల పోలీస్‌స్టేషన్‌ను సోమవారం తనిఖీ చేసిన ఆయన.. కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, స్టేషన్ రికార్డులు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆయన వెంట ఉన్నారు.

పోలీసులు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతోపాటు నేరాల నియంత్రణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఐజీ సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను ఓపికగా విని చట్టప్రకారం సత్వర పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యంతో పరిశీలించి, బాధితులకు పోలీసు శాఖపై నమ్మకం కలిగేలా విధులు నిర్వర్తించాలన్నారు.

చిట్యాల పరిధిలోని జాతీయ రహదారితోపాటు ఇతర రహదారులపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, వాటికి గల కారణాలను విశ్లేషించాలన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై నిఘా పెంచాలని ఆదేశించారు. ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణాలు, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టులు ధరించేలా అవగాహన కల్పించాలని, వేగ నియంత్రణపై ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి క్షతగాత్రులకు సకాలంలో వైద్యసాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఐజీ స్పష్టం చేశారు. బాలలపై లైంగిక నేరాలకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, పోక్సో చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితుల గోప్యతను కాపాడుతూ, వారికి రక్షణ కల్పించాలని, శాస్త్రీయ ఆధారాలతో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, బాలలపై నేరాల నివారణకు ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు.

దొంగతనాలు, ఇళ్ల చోరీలు, వాహనాల అపహరణ వంటి ఆస్తి సంబంధిత నేరాల నియంత్రణకు చర్యలు ముమ్మరం చేయాలని తెలిపారు. గతంలో చోరీలు జరిగిన ప్రాంతాలు, నేరాలు అధికంగా నమోదయ్యే ప్రదేశాలను గుర్తించి నిఘా పెంచాలని, రాత్రివేళల్లో గస్తీని విస్తృతం చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పర్యవేక్షిస్తూ, నేరాల గుర్తింపునకు నిఘా కెమెరాలు, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. చోరీ కేసుల్లో నిందితులను గుర్తించేందుకు పక్కా ఆధారాలు సేకరించి, అపహరణకు గురైన ఆస్తిని స్వాధీనం చేసుకునేలా దర్యాప్తు చేయాలని ఆదేశించారు.

రౌడీషీటర్లు, గతంలో నేరాలకు పాల్పడినవారు, పునరావృత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఐజీ సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, గ్రామాలు, పట్టణాల్లో ప్రజలతో సమన్వయం పెంచుకోవాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఆన్‌లైన్ మోసాలకు గురైనవారు వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేసేలా ప్రచారం నిర్వహించాలని సూచించారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి దర్యాప్తులను వేగవంతం చేయాలని ఐజీ ఆదేశించారు. కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాలను పకడ్బందీగా సేకరించడంతోపాటు కోర్టు విచారణల్లో సాక్షుల హాజరు, సమన్ల అమలు, అభియోగపత్రాల దాఖలుపై దృష్టి సారించాలన్నారు. నేరస్తులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని, పోలీస్‌స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహిస్తూ విధుల్లో పారదర్శకత, క్రమశిక్షణ పాటించాలని సూచించారు.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ, నేరాల నియంత్రణ, మహిళలు, బాలల భద్రత, చోరీల అరికట్టడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా పోలీసు శాఖ సమగ్ర చర్యలు చేపడుతోందన్నారు. ఐజీ సూచనల మేరకు క్షేత్రస్థాయి పర్యవేక్షణను మరింత పెంచి, శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే లక్ష్యంగా ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఐజీ షాహనవాజ్ ఖాసిం సూచించారు. ఈ తనిఖీలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, చిట్యాల సీఐ సురేశ్, ఎస్ఐ వెంకట్ రెడ్డి, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను బర్తరఫ్ చేయాలి

## రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుంది: డా. పెరుమాండ్ల రామకృష్ణ

ఢిల్లీ, అక్టోబర్ 12: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య, రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తోందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీపీసీసీ నేత డా. పెరుమాండ్ల రామకృష్ణ విమర్శించారు. ఏఐసీసీ పిలుపు మేరకు ఢిల్లీలో నిర్వహించిన మార్చ్ నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో, ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి పిలుపు మేరకు, పీసీసీ అధ్యక్షులు శ్రీ బి. మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు వేమ్ నరేందర్ రెడ్డి గారు ఏఐసీసీ ఇంచార్జ్ సచిన్ సావంత్ గారు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నాయి.ఈ సందర్భంగా డా. పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణల పేరుతో జరుగుతున్న అక్రమాలపై ఎన్నికల సంఘం పారదర్శకంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కు అని, దానిని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎంతటి



పోరాటానికైనా సిద్ధంగా ఉందన్నారు.ఓటర్ల జాబితాలో అక్రమాలపై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, ఓటు హక్కు పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని డా. పెరుమాండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు.



# ఓటు హక్కుల పరిరక్షణకు పోరాటం

## ఢిల్లీలో కాంగ్రెస్ నిరసనలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

### సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్

న్యూఢిల్లీ, అక్టోబరు 12 ( అన్వేషనేత్రం ):ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటర్ల హక్కుల సంరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత సాధించాలనే డిమాండ్లతో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'ఛలో ఢిల్లీ--ప్రజాస్వామ్య పరిరక్షణ మార్చ్'లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. తెలంగాణకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఢిల్లీలో నిర్వహించిన నిరసనలో పాల్గొని ఎన్నికల సంఘం పనితీరుపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ చేపట్టిన ఆందోళనకు సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో



ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి అర్హుడైన పౌరుడికి ఆ హక్కును కాపాడటం ఎన్నికల సంఘం బాధ్యత అని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలపై వస్తున్న అభ్యంతరాలు, ఎన్నికల ప్రక్రియ పారదర్శకతపై వ్యక్తమవుతున్న ప్రశ్నలకు సంబంధిత సంస్థలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల సంఘం జవాబుదారీతనం అవసరం

ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను కేంద్ర ప్రభుత్వం నివృత్తి చేయాలని బాలు నాయక్ అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ప్రస్తావిస్తూ, ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేస్తోందన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాలని కోరారు. ప్రజాస్వామ్య సంస్థల స్వతంత్రతను కాపాడాలని, ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు రాజకీయ విమర్శలతో కాకుండా వాస్తవాలతో సమాధానం చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఓటర్ల జాబితాల్లో తప్పులు సరిదిద్దాలి

రాహుల్ గాంధీ ఓటు హక్కులు, రాజ్యాంగ విలువల పరిరక్షణపై లేవనెత్తుతున్న అంశాలను ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించాలని బాలు నాయక్ అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, నిరసన తెలపడం ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులని, వాటికి భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉందని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అర్హులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని, జాబితాల్లో తప్పులను సరిదిద్ది ప్రతి ఓటరు తన హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించాలని కోరారు.

ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే లక్ష్యం

ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం కలగాలంటే ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని బాలు నాయక్ పేర్కొన్నారు. ఓటు హక్కును కాపాడటం, రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రతను పరిరక్షించడం, ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టడం కోసం కాంగ్రెస్ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. ఢిల్లీలో నిర్వహించిన నిరసనలో తెలంగాణ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్న ఆయన, ఓటర్ల హక్కుల పరిరక్షణకు సంబంధించిన డిమాండ్లకు మద్దతు ప్రకటించారు.

# క్లాక్‌టవర్ జంక్షన్ అభివృద్ధికి కసరత్తు...

## ప్రపంచ బ్యాంకు బృందంతో కలిసి పనులను పరిశీలించిన:మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ, అక్టోబరు 12 ( అన్వేషనేత్రం):

నల్గొండ నగర అభివృద్ధిలో భాగంగా ప్రతిపాదించిన క్లాక్‌టవర్ జంక్షన్ అభివృద్ధి ప్రాజెక్టు పనులను మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ ప్రపంచ బ్యాంకు బృందంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత పాదచారుల వంతెన, వాణిజ్య సముదాయం, పట్టణ ప్రాంగణం, భూగర్భ జలాల పునఃభర్తీ బావులు తదితర నిర్మాణాలపై చర్చించారు.నగరాభివృద్ధితోపాటు పర్యావరణ పరిరక్షణ, ప్రజల భద్రతకు ప్రాధాన్యమివ్వాలని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టుకు అవసరమైన పర్యావరణ అనుమతులు, భూసంబంధిత అంశాలు, ప్రజాభిప్రాయ సేకరణ, నిర్మాణ సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, ఫిర్యాదుల పరిష్కార విధానాలపై ప్రపంచ బ్యాంకు బృందం పలు సూచనలు చేసింది. అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అంశాలపైనా చర్చించినట్లు తెలిసింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. వంశీకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ చైర్‌పర్సన్ అబ్బగోని రమేష్, కార్యనిర్వాహక ఇంజినీర్ బి. మనోహర, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ పి. అశోక్‌కుమార్, సహాయ ఇంజినీర్ వి. దిలీప్ భర్గవ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# డైమండ్ జువెల్లర్స్ నందు దసరా సందర్భంగా డైమండ్ మేళా

## మున్సిపల్ చైర్మన్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ :12 ( అన్వేషనేత్రం ):

సూర్యాపేట జాతీయ రహదారి సర్వీస్ రోడ్ లో ఉన్న డైమండ్ జ్యువెలర్స్ నందు జరుగుతున్న డైమండ్స్ మేళాలో సోమవారం నాడు సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డైమండ్ జ్యువెలర్స్ నందు దసరా పండుగ సందర్భంగా ఇస్తున్న ప్రత్యేక డిస్కౌంట్లతో ప్రత్యేక ఆభరణాలు స్టాక్ వచ్చిందని కాబట్టి ఈ అవకాశాన్ని కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . ఈ సందర్భంగా డైమండ్ జువెల్లర్స్ నిర్వాహకులు తెల్ల పురుషోత్తం, పొలిశెట్టి శ్రీనివాస్ లు మాట్లాడుతూ దసరా సందర్భంగా రెండు రోజుల పాటు డైమండ్స్ మేళా నిర్వహించామని ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభించిందని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్ పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట

## డబ్ల్యూసీఎల్ నుంచి పాక్ జట్టు ఔట్!

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌తో ఆడేందుకు నిరాకరించిన భారత మాజీ క్రికెటర్ల నిర్ణయంపై ఇప్పుడు మరోసారి చర్చ మొదలైంది. గత సీజన్‌లో పాక్‌తో మ్యాచ్ ఆడకుండా భారత్ తీసుకున్న నిర్ణయంపై క్షమాపణ చెప్పాలని పాకిస్థాన్ ఇప్పుడు డిమాండ్ చేసినట్లు సన్నిహిత వర్గాలను ఉటంకిస్తూ ఎన్‌డీటీవీ కథనం పేర్కొంది. ఎన్డీటీవీ కథనం ప్రకారం... ఈ డిమాండ్‌ను 'వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్' (డబ్ల్యూసీఎల్) నిర్వాహకులు తిరస్కరించడంతో పాకిస్థాన్ ఛాంపియన్స్ ప్రస్తుత టోర్నీ నుంచి వైదొలిగింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో.. భారత జట్టు పాక్‌తో మ్యాచ్ ఆడేందుకు నిరాకరించింది. ప్రజాభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకొని తీసుకున్న ఈ నిర్ణయంలో భారత్ వెనక్కి తగ్గలేదు. దీంతో గత సీజన్‌లో ఇరు జట్ల మధ్య జరగాల్సిన గ్రూప్ మ్యాచ్ రద్దయింది. సెమీఫైనల్లోనూ భారత్ ఇదే వైఖరిని కొనసాగించింది. పాక్‌తో ఆడేందుకు భారత ఆటగాళ్లు మైదానంలోకి దిగకపోవడంతో పాకిస్థాన్ వాకోవర్‌తో ఫైనల్‌కు చేరింది. భారత జట్టులో యువరాజ్ సింగ్, సురేశ్ రైనా, హర్భజన్ సింగ్, పీయూష్ చావ్లా, యూసుఫ్ పఠాన్, రాబిన్ ఉతప్ప వంటి మాజీ ఆటగాళ్లు ఉన్నారు. ఈసారి టోర్నీలో పాల్గొనేందుకు పాక్ ఆటగాళ్లకు పీసీబీ ఎన్ఓసీలు ఇచ్చేందుకు అంగీకరించింది. అయితే గత సీజన్‌లో తీసుకున్న నిర్ణయంపై భారత్ నుంచి లిఖితపూర్వక క్షమాపణ కోరింది. అంతేకాదు.. భారత ఆటగాళ్లు టోర్నీలో పాల్గొనకపోయినా అభ్యంతరం లేదని నిర్వాహకులు హామీ ఇవ్వాలని కూడా కోరింది. అయితే ఈ డిమాండ్లను డబ్ల్యూసీఎల్ నిర్వాహకులు అంగీకరించలేదు. దీంతో పాకిస్థాన్ ఛాంపియన్స్ టోర్నీ నుంచి తప్పుకుంది. దీనిపై డబ్ల్యూసీఎల్ మాత్రం 'అనుకోని పరిస్థితుల కారణంగా' పాక్ జట్టు వైదొలిగినట్లు ప్రకటించింది. 'వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్' (డబ్ల్యూసీఎల్) అనేది మాజీ అంతర్జాతీయ క్రికెటర్లతో నిర్వహించే టీ20 లీగ్. ఇందులో వివిధ దేశాలకు చెందిన మాజీ స్టార్ క్రికెటర్లు ఆయా దేశాల పేర్లతో జట్లుగా బరిలోకి దిగుతారు. భారత్ తరఫున యువరాజ్ సింగ్, సురేశ్ రైనా, హర్భజన్ సింగ్ వంటి మాజీ ఆటగాళ్లు ఆడుతున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ఆటగాళ్లకు మరోసారి మైదానంలో అభిమానులను అలరించే అవకాశం కల్పించడమే ఈ లీగ్ ప్రధాన ఉద్దేశం.

## వైభవ్‌ను స్టార్‌గా తీర్చిదిద్దుతున్న టీమిండియా




టీమిండియాలోకి వచ్చిన యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీని పెద్ద ఆటగాడిగా తీర్చిదిద్దేందుకు జట్టు మేనేజ్‌మెంట్ ప్రత్యేక దృష్టి పెడుతోంది. సీనియర్ ఆటగాళ్ల మధ్య ఉండటం, వాళ్లను గమనించడం, ప్రశ్నలు అడగడం ద్వారా 15 ఏళ్ల వైభవ్ ఎంతో నేర్చుకోగలడని భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ చెప్పాడు. వెస్టిండీస్‌తో మంగళవారం ప్రారంభమయ్యే ఐదు టీ20ల సిరీస్‌కు ముందు అతను ఈ వ్యాఖ్యలు చేశారు. వైభవ్‌కు తుది జట్టులో అవకాశం వచ్చినా.. రాకపోయినా అతడి ఎదుగుదల ఆగదని మోర్కెల్ అన్నారు. మ్యాచ్ ఆడకపోయినా డ్రెస్సింగ్ రూమ్‌లో సీనియర్ ఆటగాళ్లతో గడపడం, వాళ్లు ప్రాక్టీస్‌కు ఎలా సిద్ధమవుతున్నారు? ఇన్నింగ్స్‌ను ఎలా ప్లాన్ చేస్తున్నారు? పరిస్థితులకు తగ్గట్టుగా ఎలా స్పందిస్తున్నారు? అన్నది గమనించడం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. "ప్రాక్టీస్‌లో ఈ ఆటగాడు ఏం చేస్తున్నాడో చూడు. అతడు తొలి 15 బంతులను ఎలా ఎదుర్కొంటున్నాడు? పిచ్ నుంచి సహకారం లభిస్తే ఎలా ప్లాన్ చేస్తున్నాడు? అని యువ ఆటగాళ్లను ఆలోచించేలా చేస్తాను" అని మోర్కెల్ తెలిపాడు. ప్రతి ప్రాక్టీస్ సెషన్ తర్వాత వైభవ్ ఏం నేర్చుకున్నాడో అడుగుతానని చెప్పాడు. "నేను ఫాస్ట్ బౌలర్‌ను. బ్యాటింగ్ గురించి ఎక్కువగా చెప్పలేను. కానీ బస్సులో అతడిని 'ఈ రోజు ఏం నేర్చుకున్నావు? ఆ ఆటగాడి బ్యాటింగ్‌లో ఏం గమనించావు?' అని అడుగుతాను. ఇలా అడగడం వల్ల అతడు ఆలోచిస్తాడు. తర్వాత నెట్స్‌లోకి వచ్చినప్పుడు ఆ విషయాలను గమనించి తన ఆటకు తగ్గట్టుగా మార్చుకుంటాడు" అని వివరించాడు. ఇక భారత్-వెస్టిండీస్ టీ20 సిరీస్ తొలి మ్యాచ్ లక్నోలోని ఏకానా స్టేడియంలో జరగనుంది. ఆసియా క్రీడల నుంచి తిరిగొచ్చిన ఆటగాళ్ల ఫిట్‌నెస్, ప్రయాణ అలసటను పరిశీలించిన తర్వాత తుది జట్టును ఎంపిక చేస్తామని మోర్కెల్ తెలిపాడు. గాయంతో కొంతకాలం దూరమైన మయాంక్ యాదవ్ తిరిగి జట్టులోకి రావడం కూడా భారత్‌కు కీలకమేనన్నారు. అతడి వేగం ప్రత్యేక ఆయుధమని చెప్పాడు. నెట్ బౌలర్‌గా మొదలై ఇప్పుడు భారత్ తరఫున ఆడే స్థాయికి చేరుకున్న ప్రిన్స్ యాదవ్ కష్టపడిన తీరును మోర్కెల్ ప్రశంసించాడు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




## పవన్ కల్యాణ్ నా చిన్ననాటి క్రష్: ఆనంది

తెలుగు, తమిళ చిత్రాలతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆనంది.. ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌పై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. చిన్నప్పటి నుంచి తాను పవన్ కల్యాణ్‌కు పెద్ద అభిమానినని, ఆయనే తన క్రష్ అని ఆమె తన మనసులోని మాటను వెల్లడించారు. తన తాజా చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఆనంది మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా, మీకు ఇష్టమైన హీరో ఎవరు? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆమె ఏమాత్రం తడుముకోకుండా సమాధానమిచ్చారు. "చిన్నప్పటి నుంచి నాకు పవన్ కల్యాణ్ గారంటే ఎంతో ఇష్టం. నిజం చెప్పాలంటే చిన్నతనం నుంచే ఆయనే నా క్రష్" అంటూ తన అభిమానాన్ని చాటుకున్నారు. పవన్ కల్యాణ్ సినిమా విడుదలవుతోందంటే చాలు, తమ ఇంట్లో పండగ వాతావరణం నెలకొంటుందని ఆమె వ్యాఖ్యానించారు. వెండితెరపై ఆయన ప్రదర్శించే విలక్షణమైన మ్యానరిజమ్స్, స్టైల్‌ను తాను ఎంతగానో ఇష్టపడతానని తెలిపారు. నటిగా చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టి, తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న తర్వాత కూడా పవన్‌పై ఉన్న అభిమానం ఏమాత్రం తగ్గలేదని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆనంది చేసిన ఈ వ్యాఖ్యలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.

## 'భారతీయుడు 3 పోస్టర్ విడుదల

విశ్వనటుడు కమల్ హాసన్, అగ్ర దర్శకుడు శంకర్ కాంబోలో వచ్చిన సినిమా 'ఇండియన్'. తెలుగులో 'భారతీయుడు' పేరుతో విడుదలైంది. 1996లో రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర సంచలన విజయం సాధించింది. దీనికి కొనసాగింపుగా 2024లో 'భారతీయుడు 2' (ఇండియన్ 2) సినిమా వచ్చింది. భారీ అంచనాలతో విడుదలైన ఈ చిత్రం.. డిజాస్టర్ గా మారింది. దీంతో పార్ట్-3 ఉంటుందా లేదా? అనే దానిపై గత రెండేళ్లుగా సందిగ్ధత నెలకొంది. దీనికి తెర దించుతూ మేకర్స్ ఉన్నట్టుండి 'ఇండియన్ 3' సినిమాపై కీలక అప్డేట్ అందించారు. 'ఇండియన్ 3: వార్ మోడ్' అనే పేరుతో లైకా ప్రొడక్షన్స్ నిర్మాణ సంస్థ గురువారం ఆసక్తికరమైన టైటిల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఇందులో ముగ్గురు గుర్రపు వ్యక్తులు స్వారీతో దుమ్మురేపుతూ దూసుకెళ్తున్నట్లు కనిపిస్తోంది. "ఇండియన్-3 వార్ మోడ్‌లో పునరాగమనం మొదలవుతుంది.. ఏమాత్రం సహనం లేకుండా తిరిగి వస్తున్న సేనాపతి ఈసారి ఎవ్వరినీ ఉపేక్షించడు" అని పేర్కొన్నారు. ఈ సినిమా హిందీలో 'హిందుస్థాని 3', తెలుగులో ' భారతీయుడు 3 ' పేర్లతో వస్తుందని క్లారిటీ ఇచ్చారు. 'భారతీయుడు 2' సినిమాలో కమల్ హాసన్ తో సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, ఎస్.జె.సూర్య, ప్రియా భవానీ శంకర్, బాబీ సింహా తదితరులు కీలక పాత్రల్లో నటించారు. వీరితో పాటుగా కాజల్ అగర్వాల్ కూడా 'భారతీయుడు 3' చిత్రంలో భాగమయ్యారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం సమకూరుస్తున్నారు. రవి వర్మన్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. 'ఇండియన్ 3: వార్ మోడ్' టైటిల్ పోస్టర్ రిలీజ్ చేశారు కానీ, సినిమాని ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారనేది మేకర్స్ వెల్లడించలేదు.



## 'రణబాలి' ట్రైలర్ వచ్చేసింది!

విజయ్ దేవరకొండ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'రణబాలి' సినిమా దసరా కానుకగా థియేటర్లలోకి రానుంది. రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పీరియడ్ యాక్షన్ మూవీలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్లు, టీజర్, ఫస్ట్ సాంగ్ సినిమాపై అంచనాలు రెట్టింపు చేశాయి. ఇటీవల వచ్చిన డాక్యు సిరీస్ కూడా మంచి హైప్ తెచ్చి పెట్టింది. ఈ క్రమంలో తాజాగా మేకర్స్ ట్రైలర్ ను లాంచ్ చేశారు. 3 నిమిషాల 47 సెకండ్ల నిడివితో వచ్చిన 'రణబాలి' ట్రైలర్ ఆకట్టుకుంటోంది. 1854 - 1878 మధ్య కాలంలో బ్రిటిష్ ఇండియాలో రాయలసీమ ప్రాంతంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇందులో శింగనమల బొబ్బిలి రణబాలిగా విజయ్ దేవరకొండ విశ్వరూపం చూపించారు. ఆయన భార్య జయమ్మ పాత్రలో రష్మిక నటించారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434